తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

జనంసాక్షి

www.janamsakshi.org

కరీంనగర్ - నిజామాబాద్

రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి

పెద్దపల్లి | జగిత్యాల

మంగళవారం

06 మే 2025

పేజీలు : 8


# నిబంధనల ప్రకారం కట్టుదిట్టంగా ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలు

## కలెక్టర్ కోయ శ్రీ హర్ష

- మే 5 నుంచి మే 19 వరకు ఎలిగేడు మండలంలో రెవెన్యూ సంస్థల నిర్వహణ
- మే 10 వరకు ఇందిరమ్మ ఇండ్ల తుది లబ్ధిదారుల జాబితా ఎంపిక
- ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలపై పత్రిక సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి,మే 05(జనంసాక్షి) :** ప్రభుత్వ జారీచేసిన నిబంధనలో ప్రకారం ప్రాధాన్యత కార్యక్రమాలను కట్టుదిట్టంగా అమలు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో తన చాంబర్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలపై పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన ఆర్వోఆర్ చట్టం పై సుల్తానాబాద్ మండలం మినహా అన్ని మండలాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని, ధరణి చట్టం, భూ భారతి చట్టం మధ్య వ్యత్యాసాలను స్పష్టంగా రైతులకు వివరించామని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు పెద్దపల్లి జిల్లాలో మే ఐదు నుంచి మే 19 వరకు వెలిగేడు మండలంలోని ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ భారతి చట్టం క్రింద భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరిస్తున్నామని ,రెవెన్యూ సదస్సులలో వచ్చే దరఖాస్తులను పూర్తిస్థాయిలో జూన్ 2 వరకు పరిష్కరించేం దుకు కృషి చేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు.కోర్టు కేసుల సమస్యలు, కుటుంబ వివాదాల సమస్య లు మినహాయించి మిగిలిన అన్ని రకాల సమస్యలను భూ భారతి చట్టం వినియోగించి పరిష్కరిస్తామని అన్నారు. ప్రతిరోజు రెవెన్యూ సదస్సులో ఎన్ని దరఖాస్తులు వస్తున్నాయో సమగ్ర రికార్డు నిర్వహిస్తున్నామని, ఆర్ఎస్ఆర్, అసైన్మెంట్ సమస్యలు, సాధా బైనామా దరఖాస్తులు, పార్ - బీ సమస్యలు, ఇతర వివిధ రకాల భూ సమస్యలను భూ భారతి చట్టం ద్వారా పరిష్కరిస్తామని కలెక్టర్ తెలిపారు.రాజీవ్ యువ వికాసం పథకం కింద మన జిల్లాలో ఆన్ లైన్ అండ్ ఆఫ్ లైన్ మొత్తం కలిపి సుమారు 47 వేల దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ప్రభుత్వం కొంత మేర సబ్సిడీ,బ్యాంకు బ్యాంకు లింకేజీ కలిపి యువ వికాసం యూనిట్ గ్రౌండ్ చేయాల్సి ఉంటుందని, ఎన్.పి.ఏ ఉన్న దరఖాస్తుదారులు, సిబిల్ స్కోర్ తక్కువగా ఉన్న దరఖాస్తుదారులను, గత ఐదు సంవత్సరాలలో బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ కార్పొరేషన్ల నుంచి యూనిట్ల పోందిన దరఖాస్తులను ముందుగా మినహాయిస్తున్నామని కలెక్టర్ తెలిపారు.గత వాన కాలం ఎటువంటి సమస్యలు లేకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ విజయవంతంగా పూర్తి చేశామని, అదేవిధంగా యాసంగి పంట కొనుగోలుకు పట్టిష్ట చర్యలు చేపట్టామని అన్నారు. యాసంగి పంట సీజన్ లో పెద్దపెల్లి జిల్లాలో 3.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా 334 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ఇప్పటి వరకు 13 వేల 573 రైతుల నుంచి 240 కోట్ల విలువ చేసే లక్షా 6 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని, రైతులకు 154 కోట్ల ధాన్యం డబ్బులు చెల్లించామని కలెక్టర్ తెలిపారు.పెద్దపెల్లి జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసిన గ్రామాలలో 1940 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయగా, 700 ఇండ్లు గ్రౌండ్ చేసామని, బేస్మెంట్ వరకు పూర్తి చేసుకున్న 150 ఇండ్లకు ప్రభుత్వం నిధులు విడుదల చేసిందని, ప్రతి సోమవారం ఇండ్ల నిర్మాణ పనుల పురోగతి ప్రకారం నిధులు విడుదల అవుతున్నాయని కలెక్టర్ తెలిపారు. మే 10, 2025 వరకు జిల్లాలో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 3500 చోప్పున ( పైలెట్ ప్రాజెక్టులో మంజూరు చేసిన మినహాయించి) లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేసేందుకు పటిష్ట కార్యాచరణ అమలు చేస్తున్నామని అన్నారు. ఇందిరమ్మ కమిటీలు ఎంపిక చేసి అందించిన లబ్ధిదారుల జాబితాను అధికారులు మరోసారి వెరిఫై చేస్తున్నారని కలెక్టర్ తెలిపారు.ఇందిరమ్మ కమిటీ అందించిన జాబితాలో ఎక్కడైనా అనర్హులు ఉంటే వారిని తొలగించి వారి స్థానంలో అర్హులను ఎంపిక చేయడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఇందిరమ్మ కమిటీ ఆమోదించిన దరఖాస్తుల ధ్రువీకరణ తర్వాత జిల్లా ఇంచార్జి మంత్రి ఆమోదంతో మంజూరు పత్రాలు పంపిణీ చేసి గ్రౌండ్ చేస్తామని కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలు ఎక్కడైనా అనర్హులకు కేటాయించినట్లు తెలిస్తే వెంటనే

మిగతా8లో



# ప్రజావాణి దరఖాస్తులను పరిశీలించి చర్యలు తీసుకోవాలి

**సామాజి జిల్లా ప్రతినిధి మే 5 (జనంసాక్షి)**

ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. భూముల సమస్యలు, రెండుపడక గదుల ఇళ్లు మంజూరు, రైతు భరోసా, ఫించన్లు మంజూరు తదితర అంశాలపై ఫిర్యాదులు అందాయి. ఈ రోజు ప్రజావాణి లో 96 ఫిర్యాదులు పలు శాఖలకు చెందినవి అందాయని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి లో వచ్చిన అర్జీలను పరిశీలించి సాధ్యా సాధ్యాల మేరకు సత్వర చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా పెండింగులో ఉన్న అర్జీలపై చర్యలు చేపట్టి దరఖాస్తు దారునికి సమాచారం అందించాలని తెలిపారు. ఈ ప్రజావాణిలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, జడ్పీ సీఈవో చందర్, ఆర్డీఓ వీణ, పలు శాఖల అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.




# కొనరావుపేటలో స్వల్ప భూప్రకంపనలు

**కోనరావుపేట(జనంసాక్షి):**

కొనరావుపేట మండల కేంద్రంలో సాయంత్రం సమయంలో స్వల్పంగా భూమి కంపించింది. దీంతో ఏం జరుగుతుందో ఏమోనని భయంతో ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు.

# చివరి గింజ వరకు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేస్తాం

## కలెక్టర్ కోయ శ్రీ హర్ష

- రెవెన్యూ సదస్సులను వినియోగించుకొని భూ సమస్యలపై దరఖాస్తులు సమర్పించాలి
- పాఠశాలలో పెండింగ్ అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి
- ఎలిగేడు మండలంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్





**ఎలిగేడు,మే 05(జనంసాక్షి) :** రైతులు పండించిన నాణ్యమైన ధాన్యాన్ని చివరి గింజ వరకు మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేస్తామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఎలిగేడు మండలంలో విస్తృతంగా పర్యటించారు.ఎలిగేడు మండల కేంద్రం లోని గ్రామపంచాయతీ లో నిర్వహిస్తున్న భూ భారతీ రెవెన్యూ సదస్సు, బుర్హాన్ మియాపేట గ్రామంలో జరుగుతున్న భూ భారతి రెవెన్యూ సదస్సులను కలెక్టర్ పరిశీలించారు. భూ సమస్యలు ఉన్నవారు తమ దరఖాస్తులను రెవెన్యూ సదస్సులలో అందించాలని, భూ భారతి చట్టం ప్రకారం ప్రతి భూ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.ఎలిగేడు మండలంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు వద్ద ఐకేపి, ప్యాక్స్ ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలు, ధూళికట్ట ఐ.కె.పి, పి.ఎ.సి.ఎస్, బుర్హాన్ మియాపేట గ్రామంలో పి.ఎ.సి.ఎస్ మరియు ఐ.కె.పి ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో వేగం పెరిగిందని, నాణ్యమైన

# జ్యోతిబాపూలే గురుకుల డిగ్రీ ప్రవేశాలకు దరఖాస్తులు

**ఎల్లారెడ్డిపేట, మే 05,(జనంసాక్షి):**

మహాత్మా జ్యోతిబాపూలే తెలంగాణ బిసీ గురుకుల విద్యాసంస్థల సొసైటి పరిధిలోని రాచర్ల సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో గల జ్యోతిబాపూలే గురుకుల డిగ్రీ కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు సోమవారం ప్రిన్సిపాల్ వీర ప్రభాకర్ ప్రకటనలో వెల్లడించారు. రెగ్యులర్ కోర్సులతో పాటు వృత్తి విద్యా కోర్సులు కూడా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, 15 లోగా దరఖాస్తులను సమర్పించాలని సూచించారు. వివరాలకు 7013147565 నంబర్‌ను సంప్రదించాలని ప్రిన్సిపాల్ ప్రకటనలో వెల్లడించారు.

# చివరి గింజ వరకు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేస్తాం



ధాన్యాన్ని చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కలెక్టర్ తెలిపారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, ధాన్యం నాణ్యత ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఎఫ్.ఏ.క్యూ ప్రమాణాలు రాగానే కొనుగోలు చేస్తామని అన్నారు. అనంతరం ఎలిగేడు మండలం శివ పల్లి గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్లు త్వరగా గ్రౌండ్ చేసుకొని పనులు ప్రారంభించాలని, బేస్మెంట్ వరకు పూర్తి చేసుకున్న ఇండ్లకు ప్రభుత్వం నుండి లబ్ధిదారులకు ఒక లక్ష రూపాయల నిధులు విడుదల చేస్తుందని కలెక్టర్ తెలిపారు. దూళికట్ట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ తనిఖీ చేశారు. పాఠశాలలో ఉన్న పెండింగ్ అభివృద్ధి పనులు పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఇన్చార్జి ఆర్డీవో సురేష్, తహసిల్దార్ బషీరుద్దీన్, అడిషనల్ డి.ఆర్.డి.ఓ.రవికుమార్, ఎం.పి.డి.ఓ భాస్కర్ రావు, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుల ముందస్తు బడి బాట



**ఎల్లారెడ్డిపేట, మే 05,(జనంసాక్షి):**

ఎల్లారెడ్డిపేట మండలంలోని బండలింగంపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు సోమవారం మండు వేసవిలో ముందస్తు బడి బాట నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్. తిరుపతి, బి. రాజు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య, పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు, ప్రతి నెలలో వారానికి ఒకసారి పాటల పోటీల నిర్వహణ, ఉపన్యాస పోటీలు, క్విజ్ పోటీల నిర్వహణ నిర్వహించడం జరుగుతుందన్నారు. గ్రంథాలయంలో పుస్తక పఠనం, కరాటే పోటీలలో శిక్షణ ఇస్తున్నామని పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తూ అడ్మిషన్లు తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎస్ తిరుపతి, బి. రాజు, ఉపాధ్యాయులు ఎం. ప్రవీణ్ కుమార్, బి. బాలకిషన్, కె. రాజలింగం, రాజేందర్, మర్వాడి గంగరాజు, అనిల్ పాల్గొన్నారు.

# పార్టీ నిర్మాణంతో పాటు కార్యకర్తలను కాపాడుకుంటాం

## పీసీసీ పరిశీలకులు ఖాజా ఫక్రుద్దీన్ చైతన్య కృష్ణారెడ్డి



**ఎల్లారెడ్డిపేట, మే 05,(జనంసాక్షి):**

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య అధ్యక్షతన మూడు మండలాల కార్యకర్తల సమావేశం సోమవారం జరుగగా పిసిసి పరిశీలకులు ఖాజా ఫక్రుద్దీన్, చైతన్య కృష్ణారెడ్డిలు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ నిర్మాణంతో పాటు కార్యకర్తలను కూడా ఆదుకుంటామని ఏఐసిసి ఇచ్చిన సందేశం అన్నారు. గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులను కొత్తగా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. మండలశాఖ అధ్యక్షులను బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులను, కొత్తవారిని ఎంపిక చేయడమే తమ బాధ్యత అని పిసిసి పరిశీలకులకు అన్నారు. ఈ నెల 6, 7, 8 తేదిలలో మూడు మండలాలకు సంబంధించిన గ్రామస్థాయి కార్యకర్త నుండి జిల్లా స్థాయి నాయకుల వరకు అందరిని కలిసి నూతన కమిటీలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఇది తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జీ మీనాక్షి నటరాజన్ ఆదేశాలు అన్నారు. ఇప్పటికే జిల్లా స్థాయిలో సమీక్ష సమావేశాలను పూర్తి చేశామని ఈ రోజుతో మండల స్థాయి, అధ్యక్షులకు ఐదు పేర్లకు తగ్గకుండా ఎస్సీ, బిసి, మైనార్టీ, జనరల్ నుండి పార్టీ అధ్యక్షుల పేర్లను పిసిసికి పంపిస్తామన్నారు. కార్యకర్తల నుండి నాయకుల ప్రక్రియా నేరుగా కొనసాగుతుందన్నారు. కార్యకర్తల అభిప్రాయం మేరకు ఈ ఎన్నిక జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీలో కొత్తగా చేరిన వారికి కూడా సముచితమైన ప్రాధాన్యం కల్పిస్తామని కొత్త, పాత తేడా లేకుండా కార్యకర్తలు కలిసిపోయి పని చేసుకోవాలన్నారు. నామినేటెడ్ పోస్టులలో పాత వారికే అవకాశం ఇస్తామని రానున్న ఎన్నికలలో కొత్త వారి బలాబలాలు తెలుసుకొని సర్పంచ్, ఎంపిటిసిలు, జడ్పిటిసిలలో అభ్యర్థులను నిలపుతామన్నారు. సిరిసిల్ల నియోజకవర్గంలో ఇంచార్జీ కేకే మహేందర్‌రెడ్డి మాజీ మంత్రి కేటీఆర్‌కు మూడు చెరువుల నీళు తాగించడం జరిగిందన్నారు. కార్యకర్తలందరూ ఒకే తాటిపైకి వస్తే సిరిసిల్ల నియోజకవర్గంలో మన అభ్యర్థి జెండా ఎగరవేయడం ఖాయమన్నారు. కేకే మహేందర్‌రెడ్డి నియోజవకర్గంలో కార్యకర్తలను కలుపుకొని కష్టపడడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో ఎల్లారెడ్డిపేట, గంభీరావుపేట, వీర్నపల్లి మండలశాఖ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, ఎండి హమీద్, భూత శ్రీనివాస్‌లతో పాటు ఆయా మండలాల మార్కెట్ కమిటి చైర్మన్‌లు రాములు నాయక్, కొమిరిశెట్టి విజయ, ఎస్‌కే సాబేర బేగం, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు హరిలాల్, మైనార్టీ సెల్ అధ్యక్షులు సాహెబ్, జిల్లా నాయకులు షేక్ గౌస్, లింగంగౌడ్, గిరిధర్‌రెడ్డి, వైస్ చైర్మన్ రాంరెడ్డి, ఎల్లారెడ్డిపేట, గంభీరావుపేట, వీర్నపల్లి మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, డైరెక్టర్లు, నాయకులు పాల్గొన్నారు.



# చలివేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

## - ఎస్సై శ్రావణ్ కుమార్

**సుల్తానాబాద్,మే 5(జనంసాక్షి) :**

వేసవి కాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఏర్పాటుచేసిన చలివేంద్రాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎస్సై శ్రావణ్ కుమార్ సూచించారు. సోమవారం పట్టణంలోని పరిణీత వాటర్ ప్లాంట్ ఆధ్వర్యంలో బస్టాండ్ ముందు ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ఎస్సై శ్రావణ్ కుమార్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఐ శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ ఎండలు విపరీతంగా ఉండడంతో ప్రజలు చలివేంద్రాలతో కొంత ఉపశమనం లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వాటర్ ప్లాంట్ యజమాని నారగోని శ్రీనివాస్ గౌడ్, బైరగోని ప్రభాకర్ గౌడ్, మేడి శ్రీధర్, రమేష్, సది తదితరులు పాల్గొన్నారు.

# నర్సాపూర్ గ్రామాన్ని సందర్శించిన జిల్లా పంచాయతీ అధికారి



**ఎలిగేడు,మే 05(జనంసాక్షి) :**

ఎలిగేడు మండలం నర్సాపూర్ గ్రామాన్ని సోమవారం జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. గ్రామ పంచాయతీ పరిధిలోని ఘన ద్రవ్య వ్యర్థ నిర్వహణ కేంద్రం పనితీరును పరిశీలించారు. పొడి చెత్త,తడి చెత్తపై ప్రత్యేక అవగాహనను పెంపొందింప చేయాలని కార్యదర్శి లలితను ఆదేశించారు. గ్రామంలో ఎక్కడ కూడా చెత్తా చెదారం పేరుకు పోరాదని, మురికి కాలువల్లో నీరు నిల్వ కుండా చూడాలని సూచించారు. గ్రామ పంచాయతీ రికార్డుల నిర్వహణ సమర్థ వంతంగా నిర్వహించాలి అన్నారు. నర్సరీకి రోడ్ల వెంట ఉన్న మొక్కలకు నీటి సదుపాయం కల్పించి ఎం జి ఎస్ ఆర్ ఈ జీ ఎస్ ద్వారా ఆదాయం పెంపొందించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం పీ వో కిరణ్, ఇంజనీర్ సంధ్య గ్రామ పంచాయతీ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# ట్యాంకర్ ప్రమాదం లో ఓసిపి.5 పి.సి.పటేల్ కాంట్రాక్టు కార్మికుడు వికాస్ కుమార్ మృతి..

## - ప్రమాదం పై విచారణ జరిపి మృతి చెందిన వికాస్ కుమార్ కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్..



**గోదావరిఖని, జనం సాక్షి:**

సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని జిడికె ఓసిపి 5 లో ఉన్న పి.సి.పటేల్ కంపెనీ లో కాంట్రాక్టు కార్మికుడు గా పని చేస్తున్న బీహార్ కు చెందిన వికాస్ కుమార్ సోమవారం జరిగిన ట్యాంకర్ ప్రమాదం లో మృతి చెందాడు. ఈ విషయం తెలిసి గుర్తింపు సంఘం ఏఐటియుసి నాయకులు సింగరేణి ఏరియా హాస్పిటల్ లో మార్చురీ లో ఉన్న వికాస్ కుమార్ పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్ జరిగిన ప్రమాదం పై విచారం వ్యక్తం చేస్తూ, ప్రమాదం ఎలా జరిగిందో సింగరేణి అధికారులు గాని, పి.సి.పటేల్ కంపెనీ నిర్వాహకులు గాని చెప్పకుండా దాట వేయడం సరైంది కాదని, సింగరేణి యాజమాన్యం విచారణ జరిపి కారకులపై చర్యలు తీసుకోవాలని, అంతవరకు డెడ్ బాడీ ని హాస్పిటల్ లో ఉంచాలని, ప్రమాదం లో మృతి చెందిన వికాస్ కుమార్ కుటుంబానికి కోటి రూపాయలు ఎక్స్ గ్రేషియా చెల్లించి న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇంకా సందర్శించిన వారిలో ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం, ఉపాధ్యక్షులు మాదన మహేష్, సహాయ కార్యదర్శి రంగు శ్రీను, నాయకులు బోగ సతీష్ బాబు, సిర్ర మల్లికార్జున్, గుర్రం ప్రభుదాస్, మానాల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన జువ్వాడి కృష్ణారావు



**మల్లాపూర్,మే05 (జనంసాక్షి):** మల్లాపూర్ మండలం వెంకటరావుపేట గ్రామానికి చెందిన మల్లాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జమాలుద్దీన్ సమీప బంధువు రంజాన్ తల్లి ఇటీవల మరణించగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ఈరోజు గ్రామంలో మృతురాలి కుటుంబ సభ్యులను ప్రామర్శించారు. వారితో పాటు జిల్లాకాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షులు ఏ లాల జలపతి రెడ్డి, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పోతుశేఖర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండి జమాలుద్దీన్, ఎండి రఫీ, నానం రాకేష్, కంచె రాజు, మిట్టపల్లి జలపతి రెడ్డి,సంజీవ్, రాజేందర్ తదితరులు ఉన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత




**చిగురుమామిడి, మే 05 (జనంసాక్షి) :** ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక రవాణా జరుగుతుందనే విశ్వసనీయ సమాచార మేరకు సోమవారం ఉదయం చిన్న ముల్కనూరు చౌరస్తాలో ట్రైనీ ఎస్సై జగదీష్ వాహన తనిఖీలు చేయుచుండగా ఓటీపీ లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న పల్లెపు నరసయ్య ట్రాక్టర్ పట్టుకున్నారు. అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న అతనిపై కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు. ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న వారిపై నిఘాపెట్టామని, అలాంటివారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటా మని ఆయన హెచ్చరించారు.

## ఘనంగా లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం జాతర



**కథలాపూర్, మే 5,(జనంసాక్షి):** కథలాపూర్ మండలంలోని భూషణరావుపేట గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది పురహితులు రవి పంతులు ఆధ్వర్యంలో కల్యాణ మహోత్సవం నిర్వహించారు. అన్నదాన కార్యక్రమంలో ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## పాకిస్తాన్ ప్రజలు గో బ్యాక్



**కథలాపూర్,మే 5,(జనంసాక్షి):** కథలాపూర్ మండలంలోని ఈరోజు భారతదేశంలో అక్రమంగా నివసిస్తున్న పాకిస్తానీ జాతీయులను భారతదేశం నుండి బహిష్కరించేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని భారతీయ జనతాపార్టీ మండల అధ్యక్షులు మల్యాల మారుతి ఆధ్వర్యంలో కథలాపూర్ ఎంఆర్ఓకి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కిసాన్‌మోర్చా జిల్లా అధ్యక్షులు కోడిపెల్లి గోపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు రాచమడుగు వెంకటేశ్వరరావు,బద్రి సత్యం,బండ అంజయ్య,జిల్లా కౌన్సిల్ సభ్యులు కథలాపూర్, నరెడ్ల రవి, మహేష్, మల్యాల శ్రీనివాస్,దండిక లింగం, కాసోజి ప్రతాప్, తెడ్డు మహేష్, మల్యాల శ్రీకర్, ప్రమోద్, రాజేష్, శివ, సంతారం పాల్గొన్నారు.

# ఎంఈఓ కార్యాలయం ముందు నిరసన



**ముస్తాబాద్, మే05 (జనంసాక్షి):** ముస్తాబాద్ మండల కేంద్రంలో ఎంఆర్‌సి కార్యాలయం ముందు స్వీపర్సు స్కావెంజర్స్ పెండింగ్ జీతాల కోసం ధర్నా మండల కన్వీనర్ ఆర్ లత అధ్యక్షతన ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నాకు ముఖ్య అతిథిగా హాజరైనటువంటి స్వీపర్సు అండ్ స్కావెంజర్స్ వర్కర్స్ యూనియన్ జిల్లా కన్వీనర్ మీసం లక్ష్మణ్ యాదవ్ హాజరై కార్మికులను ఉద్దేశించి ప్రభుత్వ పాఠశాలలో సీపర్స్ అండ్ స్కావెంజర్స్ పాఠశాలలో టాయిలెట్స్ రూములో పాఠశాల ఆవరణలో శుభ్రపరుస్తున్నాము కానీ మాకు నెలనెలకు జీతాలు రావడం లేదు నాకు రావాల్సిన 10 నెలల జీతాలకు 45 రోజుల జీతమే ఇచ్చారు కానీ ఇప్పటివరకు ఎనిమిది నెలల 15 రోజుల జీతాలు చెల్లించాలని ఎన్నిసార్లు కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించిన మా జీతాలు రావడం లేదు పక్కనే ఉన్నటువంటి కరీంనగర్ సిద్దిపేట కామారెడ్డి జగిత్యాల జిల్లాలలో ఎనిమిది నెలల జీతాలు ఇప్పటికే కార్మికులకు అందినవి సిరిసిల్ల జిల్లాలో మాత్రం ఇప్పటివరకు పెండింగ్ లోనే ఉన్నవి కార్మికులు అప్పులు చేసి పుస్తె మట్టలు కుదపెట్టి కుటుంబాన్ని పోషించుకోవడం జరుగుతుంది కార్మికులకు వచ్చే జీతాలు 3000 నుండి 5000, 6000, 7000, 8000 చెల్లిస్తున్నారు నెలనెలకు చెల్లించాలని మా యొక్క జీతభత్యాలు నెలనెలకు చెల్లించాలని కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని మే 20వ తారీఖున దేశవ్యాప్తంగా ఒకరోజు సమ్మెకు వెళ్లడం జరుగుతుంది 44 కార్మిక చట్టాలకు నాలుగు కోట్లుగా విభజించి కార్మికులకు చాలా అన్యాయం జరుగుతుంది మోడీ అధికారంలోకి వచ్చి 11 సంవత్సరాలు గడుస్తున్న కార్మికులు సాధించుకున్న కార్మిక చట్టాలను ఆలోచనను పిరమించుకోవాలని కార్మిక చట్టాలు ఎత్తివేసి పెట్టుబడుదారులకు కార్పొరేట్ కంపెనీలకు సాఫ్ట్వేర్ కంపెనీలకు కొమ్ముకాస్తున్న మోడీ ప్రజలంతా తిప్పి కొట్టాలని రేపు జరగబోయే సార్వత్రిక సమ్మెలో సిరిసిల్ల జిల్లాలో ఉన్నటువంటి కార్మిక వర్గం పెద్ద సంఖ్యలో సమ్మెలో హాజరై నిరసన తెలియజేయాలని ఈ సమ్మెలో మధ్యాహ్న భోజన కార్మికులు అంగన్వాడీ కార్మికులు ఆశా కార్యకర్తలు, సెకండియములు స్కావెంజర్స్ గ్రామపంచాయతీ కార్మికులు హమాలీ కార్మికులు బీడీ కార్మికులు ఎల్ఐసి ఉద్యోగులు ఆర్టీసీ ఉద్యోగులు అసంఘటితరంగ కార్మికులు భవన నిర్మాణ కార్మికులు వేల లక్షల సంఖ్యలో హాజరై కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న మోడీకి నిరసన ప్రదర్శన చేయాలని పిలుపునివ్వడం జరుగుతుంది. ఏఐటీయూసీ అనుబంధ కార్మిక సంఘం అయినా స్కావెంజర్స్‌కు నెలనెల జీతాలు చెల్లించాలని అందరి కార్మికులందరికీ ఐడెంటి కార్డులు ఇవ్వాలని ఉద్యోగ భద్రత కల్పించాలని కనీస వేతనాలు కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని కార్మికులందరికీ ఒకే రకమైన జీతాన్ని చెల్లించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మంజుల లతా సునీత ఎం లక్ష్మి, కే శ్రీలత, సిహెచ్ ఆది మల్లయ్య ఏ శ్రీనివాస్, హేమలత, ఎండి సుల్తానా, ఎండి రజియా, రజిత, రాజేశ్వరి ఉన్నారు.

# అధిక ఉష్ణోగ్రతల వలన ఉపాధి హామీ కూలీలు అప్రమత్తంగా ఉండాలి





హెల్త్ ఎడ్యుకేటర్ అదిదెల మోహన్ రెడ్డి

**జమ్మికుంట, మే 5 (జనంసాక్షి):** వేసవి ఎండల తీవ్రతలకు ఉష్ణోగ్రతలు పెరగటం వలన ఉపాధి హామీ కూలీలు, వ్యవసాయ కూలీలు వడ దెబ్బకు గురయ్యే అవకాశం ఉందని, కావున ఉపాధి హామీ కూలీలు అప్రమతంగా ఉండాలని జమ్మికుంట మండలంలోని వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెల్త్ ఎడ్యుకేటర్ అడిదెల మోహన్ రెడ్డి అన్నారు. ఈరోజు వావిలాల గ్రామములోని పెద్ద చెరువు వద్ద పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీలకు వడ దెబ్బపై ఆరోగ్య అవగహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమములో హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధిహామీ కూలీలకు, వ్యవసాయ కూలీలకు వడ దెబ్బ లక్షణాలు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించి చెప్పినారు. వడ దెబ్బ నివారణకై ప్రజలు వివిధ రకాల పనులు చేసే కూలీలు, ప్రయాణికులు అందరూ రోజుకి 15 గ్లాసుల మంచి నీళ్లు త్రాగాలని, నీరు, పళ్ళ రసాలు, కొబ్బరి నీళ్లు, మజ్జిగ, నిమ్మ రసం, ద్రవ పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలని లేత వర్ణం తెలికైనా తెల్లని కాటన్ దుస్తువులు ధరించాలని ఉదయం 7 గంటల నుండి 10 గంటల వరకు సాయంత్రం 5 గంటల తర్వాత ఎండలేని సమయంలో పనులు చేసుకోవాలని సూచించారు. పరిశుభ్రతకు అత్యధిక ప్రాధాన్యం ఇచ్చి శుభ్రంగా రెండుపూటలా స్నానం చేయాలని మాంసం, మందు, మత్తు పదార్థలకు దూరంగా ఉండాలని తెలిపారు. ఎండ వేడిమికి డి హై డ్రేషన్ కాకుండా ఉండడానికి ఓఆర్ఎస్ ద్రావణాన్ని త్రాగాలని సూచించారు. అనంతరం ఉపాధి హామీ కూలీలందరికి ఓఆర్ఎస్ పాకెట్స్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమములో హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, ఏఎన్ఎం రమ, ఆశా కార్యకర్త రమ, ఫీల్డ్ అసిస్టెంట్ కిషన్, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు

## లయన్స్ జనరల్ ఆసుపత్రికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే



**బోధన్, మే 5 (జనంసాక్షి) :** బోధన్ పట్టణ శివారులోని లయన్స్ కంటి ఆసుపత్రి దగ్గరలో లయన్స్ జనరల్ ఆసుపత్రికి సోమవారం భోజనం ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి భూమి పూజ చేశారు. ప్రస్తుత పోటీయగంలో బోధన్ పట్టణంలో ప్రైవేటు ఆసుపత్రులు పుట్టగొడుగుల్లా వెలుస్తూ పేద మధ్యతరగతి కుటుంబంలో ఏదైనా చిన్నపాటి రోగమస్తే చాలు లక్షలాధి రూపాయలు పోగొట్టుకున్న తరుణంలో లయన్స్ బసవేశ్వర్ రావు ప్రత్యేక దృష్టిసారించి వంద రూపాయలకే వైద్యం అందించే విధంగా చర్యలు తీసుకున్నారు. లయన్స్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలోని జనరల్ ఆస్పత్రి నడిచే విధంగా ఈ విషయాన్ని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లిన బసవేశ్వర రావు అందుకు స్పందించిన ఎమ్మెల్యే లయన్స్ ఆసుపత్రికి దగ్గర్లోనే ఉన్న ప్రభుత్వ భవనాన్ని జనరల్ ఆసుపత్రికి కేటాయించే విధంగా ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు నేడు ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆ భవనానికి భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ వ్యవస్థాపకులు పోలవరపు బసవేశ్వర్ రావు, లయన్స్ ప్రతినిధులు లక్ష్మి, అనంతలక్ష్మి, కొడాలి కిషోర్, విజయ్ కుమార్, పావులూరి వెంకటేశ్వరరావు, కరటూరి సూర్యనారాయణ, నరసింహారెడ్డి, శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను సన్మానించిన ఎమ్మెల్యే




**బోధన్, మే 5 (జనంసాక్షి) :** సాలూర మండలం హున్స ప్రభుత్వ పాఠశాలకు చెందిన ఈ పల్లవి పదవ తరగతి పరీక్షలలో ఉత్తమ మార్కులు సాధించిన సందర్భంగా సోమవారం ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆమెను ఘనంగా సన్మానించారు. ప్రవేట్ పాఠశాలలకు దీటుగా హున్స ప్రభుత్వ పాఠశాల బోధన్ డివిజన్ ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి ఫలితాల్లో ఈ.పల్లవి 560 మార్కులతో మొదటి స్థానం సంపాదించడం గర్వకారణమని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. కాగా నవోదయ 9వ తరగతిలోకి యస్.బి.వైష్ణవి ఎంపికైందని, ప్రభుత్వ పాఠశాలలో సైతం ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో మంచి విద్యను అందిస్తున్న ఉపాధ్యాయులకు బోధన్ మార్కెట్ కమిటీ చైర్మన్ చీల శంకర్ కృతజ్ఞతలు తెలిపారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




**ముత్తారం మే 05 (జనంసాక్షి):** రామగిరి మండలం బేగంపేట్ జిల్లా పరిషత ఉన్నత పాఠశాలలో 2001-2002 పదోతరగతి చదివిన పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అప్పటి ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. అనంతరం వారి జ్ఞాపకాలను విద్యార్థులతో ఉపాధ్యాయులు పంచుకున్నారు. విద్యార్థిని, విద్యార్థులు వారు చదువుకున్న రోజుల్లో కొన్ని సంఘటనలను గుర్తు చేసుకొని సాయంత్రం వరకు సంతోషంగా గడిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు జంగా వెంకట్ రెడ్డి, గోవిందుల స్వామి, రమేష్, భాస్కర్, రవి, తిరుపతి, మల్లేష్, లింగచారి, సంతోష్, సతీష్ కుమార్, రమేష్, సరిత, రజిని, ఉదయ సంధ్య,రజిత, స్వాతి, మహేశ్వరీతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## హైకోర్టు న్యాయమూర్తి మృతిపట్ల మంత్రి శ్రీధర్ బాబు సంతాపం



**మంథని, (జనంసాక్షి) :** తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎం.జి. ప్రియదర్శిని మృతి పట్ల రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఎక్స్ వేదికగా సంతాపాన్ని తెలియజేశారు. న్యాయ రంగానికి ఆమె చేసిన కృషి చిరస్మరణీయమని, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. ఆమె కుటుంబానికి మంత్రి శ్రీధర్ బాబు తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం బేగంపేట జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2001-02 సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని సోమవారం ఘనంగా నిర్వహించుకున్నారు. ముందుగా ఆనాడు చదువుకున్న పాఠశాలకు వెళ్లి తరగతి గదిలో ఆనాటి తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను ఈ సందర్భంగా సన్మానించుకున్నారు. ఈ కార్య క్రమంలో పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కల్యాణలక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన కోరుట్ల ఎమ్మెల్యే డా.సంజయ్



**ఇబ్రహీంపట్నం, మే 5,(జనంసాక్షి):** ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఇబ్రహీంపట్నం మండలానికి చెందిన 34 లక్షల 3 వేల 944 రూపాయల విలువ గల 34 కల్యాణ లక్ష్మి చెక్కులను, ఇబ్రహీంపట్నం మండలానికి చెందిన రూ 4,36,000 విలువగల 12 సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## కుమ్మన్‌పల్లిలో ఘనంగా బీరప్ప కామరతి కళ్యాణం



**బోధన్, మే 5 (జనంసాక్షి) :** బోధన్ మండలం కుమ్మన్ పల్లి గ్రామంలో సోమవారం శ్రీ బీరప్ప కామరతి కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. బీరప్ప పండుగ ప్రతీ ఐదు సంవత్సరాలకు ఒకసారి నిర్వహించబడుతుందని పాడిపంటలు, పశువులు సమృద్ధిగా ఉండాలని భగవంతుడు ఎల్లవేళలా కృప ఉండాలని చెప్పేసి కళ్యాణం జరపడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గొర్రెల మేకల సహకార సంఘం అధ్యక్షులు దేవరావు, కురుమ సంఘం మండల అధ్యక్షులు మేడి రవి, టౌన్ అధ్యక్షులు వీరయ్య, కురుమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఇరుగొండ రాజు, మందర్న మాజీ సర్పంచ్, బిజెపి సాలూర మండల అధ్యక్షులు రావుబగంగాధర్, అంబం సాయిలు, జయరాం, కుమ్మన్ పల్లి అంజయ్య, డీలర్ మల్లయ్య, సాయిలు, జయరాం, అశోక్, సాయిలు, ఆమ్దాపూర్ రాజు, కొప్పర్గ సాయిలు, మల్లేష్, సాయిగౌండ, హనుమంతు, పోశెట్టి తదితరులు పాల్గొన్నారు.

## దేశంలోని ప్రతి పౌరుడికి ఆధార్ వాలే రైతుకు యూనిక్ ఐడి

• ముత్తారం మండల వ్యవసాయాధికారి అనూష



**ముత్తారం మే 05 (జనంసాక్షి):** దేశంలోని ప్రతి పౌరుడికి ఆధార్ గుర్తింపు వాలే ప్రతి రైతుకు ఒక విశిష్టమైన 11 అంకెల యూనిక్ ఐడి నెంబర్ ఉండాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందని మండల వ్యవసాయాధికారి అనూష తెలిపారు. వ్యవసాయ రంగాన్ని డిజిటలైజేషన్ చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ ప్రాజెక్ట్ తీసుకువచ్చిందని తెలిపారు. ముత్తారం మండలంలోని మైదంబండ, ఖమ్మంపల్లి పరిధిలో రైతులకు యూనిక్ ఐడిని కేటాయించేందుకు రైతుల నుంచి దరఖాస్తులను స్వీకరించే కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూమి ఉన్న ప్రతి రైతు భూములకు సంబంధించిన వివరాలతో ఫార్మర్ రిజిస్ట్రీ చేయనున్నట్లు, ప్రతి రైతు తమ ఆధార్, ఆధార్ రిజిస్టర్ మొబైల్, పట్టా పాస్‌బుక్తో గ్రామ వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించాలని సూచించారు. తద్వారా యూనిక్ ఐడిని పొంది రైతులకు కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఇఓలు హారిక, శ్రీలేఖ, రైతులున్నారు.

## ఇంటర్మీడియట్ ప్రవేశాల కోసం దరఖాస్తుల ఆహ్వానం






**శంకరపట్నం మే 05 (జనంసాక్షి):** కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజీలో ఇంటర్మీడియట్ ప్రవేశాల కోసం ఆసక్తి గల విద్యార్థులు మే5 నుంచి 20 తేదీ వరకు ఆన్లైన్ దరఖాస్తులు చేసుకోవాల్సిందిగా ప్రిన్సిపల్ వి.సరిత తెలియజేశారు. ఇంటర్మీడియట్ ఎంపీసీ, సీఈసీ, బైపిసి మూడు గ్రూపుల్లో ఒక్కొక్క గ్రూపుకు 40 సీట్లు కలవని, బాలికలకు ఉచిత హాస్టల్ వసతి కలదని తెలియజేశారు. ఈనెల 27 నుంచి 31వ తేదీ వరకు ధ్రువపత్రాల పరిశీలన ఉంటుందని జూన్ 1 నుండి తరగతులు ప్రారంభమవుతాయని వెల్లడించారు. ప్రవేశం పొందగోరు విద్యార్థిని విద్యార్థులు ఆన్‌లైన్‌లో ద్వారా దరఖాస్తు చేసుకోవలాని పెర్కొన్నారు.

## జిల్లా అధికారుల కన్వర్జేషన్స్ సమావేశ నిర్వహణ




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 5 (జనంసాక్షి):** కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధ్యక్షతన డిస్టిక్ ఆఫీసర్ల కన్వర్జేన్స్ మీటింగ్ నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఓపెన్ స్కూలింగ్ అడల్ట్ ఎడ్యుకేషన్ ఉల్లాస్ మరియు సెల్ఫ్ ఉద్యోగులు ఒకరి కొకరు కోఆర్డినేట్ చేసుకుంటూ నిరక్షరాసులను అక్షరాసులుగా తీర్చిదిద్దాలని ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీ చందర్, డిఐఈఓ సలాం, డిఆర్డిఓ సురేందర్, డిపిఎం సుధాకర్ శ్రీధర్ రెడ్డి, పిడి మెప్మా పాల్గొనడం జరిగింది.



## విజయసాయి విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే




**బోధన్, మే 5 (జనంసాక్షి) :** పదవ తరగతి పరీక్ష ఫలితాలలో ఉత్తమ మార్కులు సాధించిన విజయ సాయి విద్యార్థులను ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి సన్మానించారు. విజయసాయి పాఠశాలలో జరుగుతున్న చండీయాగాన్ని సందర్శించి ఆశీర్వాదం తీసుకున్న ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అనంతరం విజయసాయి విద్యార్థులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విజయసాయి పాఠశాల ప్రిన్సిపల్ కృష్ణమోహన్, పీఆర్వో ఐఆర్ చక్రవర్తి తదితరులు ఉన్నారు.

## ఈ-ఫార్మర్ రిజిస్ట్రీ ప్రోగ్రాంను సద్వినియోగం చేసుకోవాలి : మంథని ఏడిఏ అంజని



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా మంథని డివిజన్‌లోని మంథని, రామగిరి, కమాన్‌పూర్, ముత్తారం మండలాల్లోని అన్ని క్లస్టర్లలో ఫార్మర్ రిజిస్ట్రీ ప్రోగ్రాంను ప్రారంభించినట్లు వ్యవసాయశాఖ మంథని ఏడిఏ అంజని తెలిపారు. వ్యవసాయ రంగాన్ని పూర్తిగా డిజిటలైజ్ చేయాలనే సంకల్పంతో కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఈ కార్యక్రమమును చేపట్టడం జరుగుతున్నట్లు పేర్కొన్నారు. రామగిరి మండలం ఆదివారంపేట రైతు వేదికలో సోమవారం జరిగిన కార్యక్రమంలో పాల్గొని ఈ ఫార్మర్ రిజిస్ట్రీ విధానం గురించి రైతులకు వివరించారు. ప్రతి రైతు తన భూ వివరాలతో కూడిన సమాచారముతో ఈ ఫార్మర్ రిజిస్ట్రీని నమోదు చేసుకోవడం ద్వారా రైతుకు 11 అంకెల ఐడిని కేటాయించడం జరుగుతుందన్నారు. ఇందుకోసం ప్రతి రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని ఏడిఏ అంజనీ కోరారు.

## ముందస్తు బడిబాట కార్యక్రమం



**కథలాపూర్, మే 5,(జనంసాక్షి):** ఈరోజు కథలాపూర్ మండల కేంద్రములో సోమవారం రోజున బడిబాట కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కాంప్లెక్స్ స్థాయిలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## అంబలి పంపిణీ చేసిన "కోలేటి" కుటుంబం

**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్ మండల కేంద్రంలోని ఎస్బిఐ బ్యాంకు ఆవరణలో చత్రపతి శివాజీ యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్ర ఆవరణలో సోమవారం ఉమ్మడి మండల మాజీ ఎంపీపీ కోలేటి మారుతి కుటుంబం వారి తల్లి స్వర్గీయ కోలేటి సుశీల జ్ఞాపకార్థం అంబలి పంపిణీ చేశారు. మండుటెండల్లో బ్యాంకుకు, ఇతర సేవల నిమిత్తం వచ్చిన ప్రజలకు అంబలిని పంపిణీ చేయడం పట్ల చత్రపతి శివాజీ యువసేన అధ్యక్షులు జంగపల్లి సతీష్ ఈ సందర్భంగా కోలేటి కుటుంబానికి కృతజ్ఞతలు తెలియజేశారు.



## మే 10 లోపు ఈ.డి.సి సెంటర్ నందు పని చేసేందుకు దరఖాస్తు చేసుకోవాలి

### - డి.ఐ.సి జనరల్ మేనేజర్ ఏ. కీర్తి కాంత్

పెద్దపల్లి,మే 05(జనంసాక్షి) :
మే 10 లోపు ఈ.డి.సి సెంటర్ నందు పని చేసేందుకు ఆసక్తి గలవారు దరఖాస్తు చేసుకోవాలని డి.ఐ.సి జనరల్ మేనేజర్ ఏ. కీర్తి కాంత్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రపంచ బ్యాంకు మద్దతుతో తెలంగాణ ప్రభుత్వం ర్యాంప్ కార్యక్రమం క్రింద జిల్లా ఇండస్ట్రీస్ సెంటర్ వద్ద ఎంటర్ ప్రైజ్ డెవలప్మెంట్ సెంటర్ (ఈ.డీ.సి) లను ఏర్పాటు చేస్తుందని, ఈ.డి.సి సెంటర్లు చిన్న సూక్ష్మ మధ్య తరహ పరిశ్రమల మార్కెట్ పెంపు, రుణాల సమీకరణ, అభివృద్ధి కి తోడ్పాటును అందిస్తాయని తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని జిల్లాలలో ఏర్పాటు చేసే ఈ.డి.సి కేంద్రాల వద్ద ఒక మేనేజర్, ఒక అసిస్టెంట్ మేనేజర్ లను నియమించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుని దరఖాస్తులను ఆహ్వానిస్తుందని, గ్రాడ్యుయేషన్ లేదా పోస్ట్ గ్రాడ్యుయేషన్ మేనేజ్మెంట్ లేదా ఇంజనీరింగ్ బ్యాక్ గ్రౌండ్ తో పూర్తి చేసుకున్న అభ్యర్థులు మే 10 లోగా తమ దరఖాస్తులను సమర్పించాలని తెలిపారు.ఆసక్తి గల అభ్యర్థులు ఇతర వివరాల కోసం డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ. నిమ్స్ మీ.గౌ.ఇన్ అనే వెబ్ సైట్ లేదా సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని రూమ్ నెంబర్ 231 లో గల జనరల్ మేనేజర్, డి.ఐ.సి కార్యాలయాన్ని సందర్శించాలని ఏ. కీర్తి కాంత్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## పాకిస్తానీయులను భారత్ నుండి తరలించాలి

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి మే 5 (జనంసాక్షి):**
భారత దేశంలో ఉన్న పాకిస్తాను పౌరులను వెంటనే తరలించాలని సోమవారం భాజపా పిలుపు మేరకు జిల్లాలోని అన్ని మండలాల తహసీల్దార్లకు భాజపా నాయకులు వినతి పత్రాలు అందచేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాకిస్తాన్ మద్దతుతో ఆశ్రయం పొందిన ఉగ్రవాదులు గత నెల 22 న కాశ్మీర్లోని పహల్గామ్ ప్రాంతంలో క్రూరమైన దాడికి పాల్పడటంతో 26 మంది అమాయక పౌరుల ప్రాణాలను బలిగొన్నారు.ఈ దారుణ ఘటన దేశవ్యాప్తంగా తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించింది. పాకిస్తాన్ ఇంటిలిజెన్స్ ఏజెన్సీ మరియు అక్కడి సైన్యం ఆదేశాల మేరకు ఈ క్రూరమైన దాడి ప్రణాళికాబద్ధంగా జరిగిందని సమాచారం. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే శక్తులపై మునుపెన్నడూ లేని విధంగా కఠినమైన చర్యలు తీసుకోవాలని ఆలోచనలో ఉన్నారు. ఈ చర్యల ద్వారా ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే సంస్థలు లేదా దేశాలు తప్పించుకోలేవని స్పష్టం చేశారు.ప్రదాని భారత రక్షణ దళాలకు స్వేచ్ఛ



నిచ్చారన్నారు.కేంద్ర ప్రభుత్వం సింధు నదీ జలాల ఒప్పందాన్ని రద్దు చేయడం, పాకిస్తాన్తో దౌత్య సంబంధాలను తగ్గించి పరిమితం చేయడం, పాకిస్తానీ పౌరులకు జారీ చేసిన వీసాలను రద్దు చేయడం, మరియు పరిమిత గడువులోగా వారిని దేశం నుండి బహిష్కరించడం వంటి చర్యలను తీసుకుందన్నారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో నివసిస్తున్న చెల్లుబాటు అయ్యే పత్రాలు లేని, గడువు ముగిసిన వీసాలు కలిగి ఉన్న లేదా వీసాలు సస్పెండ్ చేయబడిన పాకిస్తానీ జాతీయులందరినీ వెంటనే గుర్తించాలని వినతి పత్రాలు అందచేశామన్నారు.జిల్లా కేంద్రంలో జిల్లా అధ్యక్షుడు గోపి,సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు దూమాల శ్రీకాంత్ ఆధ్వర్యంలో కలెక్టరు కు, వేములవాడ పట్టణ అధ్యక్షుడు రాపెల్లి శ్రీధర్, అర్బన్ అధ్యక్షుడు బుర్ర శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో వేములవాడ తహసిల్ కార్యాలయంలో, వివిధ మండలలో మండల అధ్యకులు ఆయా మండలాలలో వినతిపత్రాలు అందచేశారు.

## అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి

### - అదనపు కలెక్టర్ డి.వేణు

పెద్దపల్లి,మే 05(జనంసాక్షి) :
ప్రజల అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి.వేణు ప్రజల అర్జీలను స్వీకరించారు.ప్రజలు తమ సమస్యలు తెలుపుతూ ఇచ్చిన దరఖాస్తులను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని అన్నారు.ముత్తారం మండలం ఓడేడు గ్రామానికి చెందిన భోగి రాజు రహదారి కింద సర్వే నెంబర్ 36/3 లోని 30 గుంటల భూమి కోల్పోయానని తనకు 14 గుంటల డబ్బులు మాత్రమే వచ్చాయని మిగిలిన 16 గుంటల డబ్బులు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా మంథని రెవెన్యూ డివిజన్ అధికారిక రాస్తూ పరిశీలించే చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. పెద్దపల్లి పట్టణం 16వ వార్డుకు చెందిన కనకయ్య



సర్వే నెంబర్ 1459 లో అర గుంట భూమి 1998 లో కొనుగోలు చేశానని, తనకు ఆ భూమిని సాధా బైనామా చేసి తన పాస్ పుస్తకంలో చేర్చాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు.ప్రజావాణిలో జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి పని దినాలను తగ్గించడం దారుణం

### ఎమ్మార్పీఎస్ కొమ్మెట రాజు



ముస్తాబాద్ మే 5 (జనం సాక్షి)
సీఎం రేవంత్ ఢిల్లీకి 42 సార్లు చక్కర్లు కొట్టినా ప్రయోజనం శూన్యం: ముస్తాబాద్ మండల కేంద్రంనికి మంజూరైన ఉపాధి హామీ పనిదినాలను కేంద్ర ప్రభుత్వం తగ్గించడం దారుణమని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు తుమ్మట రాజు అన్నారు.024-25లో 12.22 కోట్ల పనిదినాలను మంజూరు చేస్తే. ఇప్పుడు కేవలం 6.5 కోట్లకు పరిమితం చేశారని శనివారం ఎక్స్ వేదికగా విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి 42 సార్లు ఢిల్లీకి చక్కర్లు కొట్టినా తెలంగాణకు సాధించిందేమీ లేదని తెలిపారు. కాంగ్రెస్, బీజేపీలకు చెరో 8 మంది ఎంపీలున్నా రాష్ట్రానికి ప్రయోజనం శూన్యమన్నారు. రాష్ట్రానికి జరుగుతున్న నష్టంపై నోరు మెదపకపోవడం దుర్మార్గమని వ్యాఖ్యానించారు. రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి హామీ కూలీలకు నాలుగు నెలలుగా జీతాలు చెల్లించ కుండా వారి జీవితాలతోఆడుకుంటున్నదని మండిపడ్డారు.

**రైతు బీమా నిర్వీర్యం**

రైతు బీమా పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి నిర్వీర్యం చేశారని హరీశ్ రావు విమర్శించారు. ఫిబ్రవరి నెలలోనే చెల్లించాల్సిన రూ.775 కోట్ల ప్రీమియంను మూడు నెలలుగా చెల్లించ లేదన్నారు. అసలు రైతు బీమా పథకం కొనసాగుతున్నదా లేదా అనుమానం కలుగుతున్న దన్నారు. ఇది కచ్చితంగా రైతు వ్యతిరేక ప్రభుత్వమేనన్నారు. పాలన గాలికి వదిలేసి గాలి మోటార్లలో చక్కర్లు కొట్టే ముఖ్యమంత్రి, మంత్రులకు రైతు కుటుంబాల కన్నీళ్లు కనిపించడం లేదా? అని ఆయన నిలదీశారు. వివిధ కారణాలతో మూడు నెలల్లో వంద మందికిపైగా రైతులు చనిపోయినట్టు తెలుస్తున్నదన్నారు. ప్రభుత్వం ప్రీమియం చెల్లించకపోవడంతో వారికి బీమా అందకుండా పోయిందని కోమ్మెట రాజు పేర్కొన్నారు.

## ఫార్మర్ రిజిస్ట్రీ ..

### రైతుకు విశిష్ట గుర్తింపు నెంబర్..

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి మే 5 (జనంసాక్షి):**
ఆధార్ తో దేశంలోని ప్రతి పౌరునికి గుర్తింపు ఇచ్చినట్లుగానే ప్రతి రైతుకు 14 నెంబర్లతో విశిష్ట సంఖ్య (యూనికోడ్) ని కేటాయించాలని కేంద్రం నిర్ణయించింది. ఈ క్రమంలో సోమవారం వేములవాడలోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో వ్యవసాయ రంగాన్ని పూర్తిగా డిజిటలైజ్ చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఈ ప్రాజెక్టును భూమి ఉన్న ప్రతి రైతు తనకు ఉన్న భూములకు సంబంధించిన వివరములతో కూడిన సమాచారంతో ఈ ఫార్మర్ రిజిస్ట్రీ ఏర్పాటు కాబోతుంది.రెవెన్యూ శాఖ ద్వారా సేకరించిన భూ యాజమాన్య



వివరములను రైతు యొక్క ఆధార్ సంఖ్యను అనుసంధానం చేయడం ద్వారా ఈ ఫార్మర్ ఐడి ని కేటాయించడం చేస్తున్నారు. ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు ఏ రకమైన చట్టబద్ధ యాజమాన్య హక్కును కల్పించదు. కేవలం రెవెన్యూ శాఖ వద్ద ఉన్న భూ యాజమాన్య వివరాలను ప్రామాణికంగా తీసుకొని ఈ రైతులకు ఫార్మర్ ఐడి కేటాయించడం చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ అనుసంధానం చేయడం ద్వారా పిఎం కిసాన్ లబ్ధిదారులకు తదుపరి విడతల వారిగా లబ్ధి పొందుటకు ప్రామాణికంగా ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు ప్రక్రియ తప్పనిసరి చేస్తూ కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింది.రాష్ట్ర ప్రభుత్వ సంబంధిచిన పథకాలు అయిన రైతు భరోసా రుణమాఫీ తదితర రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు ఫార్మర్ రిజిస్ట్రీకి ఏ రకమైన సంబంధం వుండదు.
రైతు విశిష్ట సంఖ్యను (ఫార్మర్ ఐడి) పొందుటకు మీ ఆధార్ మరియు భూ యాజమాన్య పాస్ పుస్తకము ఆధార్ కు లింక్ చేయబడిన మొబైల్ నెంబరుతో సమీపం లోని వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించి ఫార్మర్ ఐడీకి రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. వేములవాడ ప్రాంతంలో రైతు విశిష్ట నమోదును వ్యవసాయ శాఖ అధికారులు చేశారు.

## ఎమ్మెల్యేకి ఫోన్ చేసి గల్ఫ్ కు వెళ్తావా పంపిస్తాం

### అంటూ బేరాలు

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి మే 5 (జనంసాక్షి):**
వేములవాడ ఎమ్మెల్యే అది శ్రీనివాస్ కు ఫోన్ చేసి గల్ఫ్ కు వెళ్తావా.. పంపిస్తాం అంటూ బేరాలు చేసిందో యువతి.నేను ఎమ్మెల్యేను అని చెప్పినా యువతి పట్టించుకొక పోవడంతో ఫోన్ల ద్వారా విసిగించడంతో ప్రభుత్వ విప్ ఫోన్ కాల్ పై ఆరా తీయాలని పోలీసుల దృష్టికి తీసుకెళ్లాడు. పోలీసులు ఆ నెంబర్ పై ఆరా తీయగా తీగ లాగితే అక్రమ దందా బయటపడింది.జగిత్యాల జిల్లా కేంద్రంగా లక్ష్మీ గల్ఫ్ ట్రావెల్స్ పేరుతో ట్రావెల్స్ ఏజెన్సీనీ నవీన్ నిర్వహిస్తున్నాడు. ఆ ట్రావెల్ ఏజెన్సీలో ఓ మహిళ ఉద్యోగి ఏర్పాటు చేసుకుని ఆమె ద్వారా చుట్టుపక్కల ప్రాంతాల యువతకు ఫోన్లు చేయించి గల్ఫ్ లో ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ ట్రాప్ చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు వెంటనే ఆ ట్రావెల్స్ వద్దకు చేరుకొని నవీన్ ను అరెస్ట్ చేశారు.

# మే 15న పోచంపల్లిని సందర్శించనున్న మిస్ వరల్డ్ 2025 పోటీదారులు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 5 (జనంసాక్షి)**
ఒక ఉత్సాహభరితమైన సాంస్కృతిక ప్రదర్శనలో భాగస్వాములు అవుతున్న మిస్ వరల్డ్ - 2025 గ్రూప్ -2 పోటీదారులు మే 15న ప్రపంచ ప్రఖ్యాత చేనేత గ్రామం పోచంపల్లిని సందర్శించనున్నారు. ఈ ప్రత్యేక కార్యక్రమం భారతదేశంలోని అత్యంత ప్రసిద్ధ వస్త్ర సంప్రదాయాలలో ఒకటైన పోచంపల్లి ఇక్కత్ పై ప్రపంచ దృష్టిని ఆకర్షించనుంది. తెలంగాణలోని యాదాద్రి భువనగిరి జిల్లాలో ఉన్న పోచంపల్లి, దాని సంక్లిష్టమైన ఇక్కత్ నేత పద్ధతులకు అంతర్జాతీయంగా ప్రశంసలు అందుకుంది. పోచంపల్లిని యునెస్కో ప్రపంచంలోని ఉత్తమ పర్యాటక గ్రామం గా గుర్తించింది, ఇది చేతిపనులు, సంస్కృతి మరియు వారసత్వానికి సజీవ మ్యూజియం. మిస్ వరల్డ్ పోటీదారులు ఇక్కత్ సాంప్రదాయ టై-అండ్-డై ప్రక్రియను అనుభవిస్తారు, నిష్ణాతులైన నేత కార్మికులతో సంభాషిస్తారు మరియు హైదరాబాద్ నిజాంలు ఒకప్పుడు అభిమానించిన డబుల్ ఇకాట్ కళాఖండం అయిన ఐకానిక్ టెలియా రుమల్ తయారీని చూస్తారు. ఆచార్య వినోబా భావే నేతృత్వంలోని భూదాన్ ఉద్యమంలో చారిత్రాత్మక పాత్ర పోషించిన ఈ గ్రామం వస్త్ర కళాత్మకత మరియు సామాజిక-సాంస్కృతిక వారసత్వం యొక్క అరుదైన మిశ్రమాన్ని అందిస్తుంది. మిస్ వరల్డ్ వేదిక అపూర్వమైన అంతర్జాతీయ దృశ్యమానతను అందిస్తున్నందున, ఈ ప్రతిష్టాత్మక సందర్శన తెలంగాణ యొక్క గొప్ప చేనేత వారసత్వాన్ని ప్రపంచ పటంలో ఉంచుతుంది. పోచంపల్లి యొక్క శక్తివంతమైన నేత, గ్రామీణ హస్తకళ మరియు సాంస్కృతిక లోతును ప్రదర్శించడం ద్వారా, ఈ కార్యక్రమం ప్రపంచవ్యాప్తంగా ఉన్న చేనేత అభిమానులకు భారతదేశ జీవన సంప్రదాయాల యొక్క శక్తివంతమైన వేడుకగా మారుతుంది. ఈ నెల చివర్లో హైదరాబాద్‌లో జరిగే మిస్ వరల్డ్ గ్రాండ్ ఫినాలే కోసం అంచనాలు పెరుగుతున్న కొద్దీ, పోచంపల్లి సందర్శన ఒక హైలైట్‌గా ఉంటుంది. చేనేత వారసత్వాన్ని , మగ్గం తెలంగాణ కథను ప్రపంచానికి తెలియజేస్తుం.



## వేసవి శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి: ఎంఈఓ

**పెద్ద కొడప్గల్ మే 05 (జనంసాక్షి):**
పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం వేసవి శిబిరాన్ని విద్యాశాఖ మండల అధికారి ప్రవీణ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 15 రోజులపాటు సమ్మర్ క్యాంపు ఉదయం 8 గంటల నుంచి 11:40 గంటల వరకు కొనసాగుతుందని తెలిపారు. 13 వయస్సు లోపు బాల బాలికలకు స్పోకెన్ ఇంగ్లీష్, కరాటే, యోగ ఉచితంగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. మండలంలోని విద్యార్థులు వేసవి శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శిక్షణ కోర్స్ డైరెక్టర్ కమల, శిక్షకులు శివప్రసాద్, సాయిలు పాల్గొన్నారు.





## దళిత యువకుడిపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 5 (జనం సాక్షి)**
దళిత యువకుడి పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని మతిస్థిమితం లేని యువకుడిపై దాడి అమానుషం నిందితులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని, ఎం ఆర్ పి ఎస్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు భూమయ్య మాదిగ డిమాండ్ చేశారు. మతిస్థిమితం లేని దళిత యువకుడిపై దాడి చేసిన దుండగులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని ఇటీవల సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం వేచరేని గ్రామంలో బేడ బుడగ జంగం కులానికి చెందిన మతిస్థిమితం లేని యువకుడు అజయ్ కుమార్ ఆంజనేయ స్వామి గుడిలోకి ప్రవేశించాడనే కారణంతో కొందరు వ్యక్తులు సభ్య సమాజం తలదించుకునేలా కాళ్లు చేతులు కట్టివేసి బట్టలూడదీసి నగ్నంగా ఊరేగింపు చేస్తూ దాడి చేయడం అమానుషమని తెలిపారు. ప్రజా ప్రభుత్వంలోనూ దళితులపై దాడులు నిత్యం జరుగుతున్నాయని, ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నిందితులను కఠినంగా శిక్షించాలని లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు భూమయ్య ఉమ్మడి జిల్లా గౌరవ అధ్యక్షులు పోచిరాంమాదిగ నియోజకవర్గ ఇన్చార్జ్ వెండి యాదవరావు అని మండల అధ్యక్షులు ఆయిల్ వార్ మారుతి, సర్వగల రవీందర్ మాదిగ, శంకర్ మాదిగ, మైపాల్ మాదిగ, యాదవ్, మారుతి, బాలాజి, సురేష్, రవికుమార్, ఎం ఆర్ పి ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం..

### దొంగతనాల నివారణకు గస్తీ కమిటీలు

**పెద్ద కొడప్గల్ మే 05 (జనంసాక్షి):**
పెద్ద కొడప్గల్ మండలంలోని పోచారం, చిన్న తక్కడపల్లి గ్రామాలలో ఆదివారం రాత్రి ఎస్ఐ మహేందర్ ఆద్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్బంగా ఎస్ఐ మహేందర్ మాట్లాడుతూ.. ఎస్పీ ఆదేశాల మేరకు సైబర్ నేరాలపై, దొంగతనాలపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. గ్రామస్తులతో సెక్యూరిటీ ఫోర్స్ లను తయారు చేసినట్లు, సెక్యూరిటీ ఫోర్స్ రాత్రి



సమయంలో గ్రామాలలో దొంగతనాల నివారణకు గస్తీ నిర్వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది సాయిశివ, రమేష్, జైల్ సింగ్, గ్రామస్తులు ఉన్నారు.




## 2006 అటవి హక్కుల చట్టాన్ని అమలు చేయాలి

### రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు సారా సురేష్

**కమ్మర్పల్లి 05 మే (జనంసాక్షి):**
పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని 2006 అడవి హక్కుల చట్టాన్ని అమలు చేయాలని అఖిలభారత ఐక్య రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు సార సురేష్ డిమాండ్ చేశారు. సోమవారం రోజున కమ్మర్పల్లి మండల కేంద్రంలోని తాహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి. ఐక్య రైతు సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో తాహసిల్దార్ కు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2006 అటవి హక్కుల చట్టాన్ని అమలు చేయిస్తామని ఆనాటి ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు 14 లక్షల ఎకరాలకు పట్టాలిస్తానని చెప్పి కేవలం నాలుగు లక్షల ఎకరాలకు పట్టాలిచ్చి చేతులు దులుపుకున్నారని. రాష్టంలో ప్రభుత్వ లెక్కల ప్రకారం సుమారు 54 లక్షల ఎకరాల భూమిని బడుగు బలహీన వర్గాలైన గిరిజనులు,బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు సాగు చేసుకుంటూ ఉంటే వారందరికీ పట్టాలు పంపిణీ చేస్తామని చెప్పి మాట తప్పారని,అలాగే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే పోడు భూములకు పట్టాలు ఇస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి16 నెలలు గడుస్తున్నా పట్టాల విషయం మర్చిపోయారని విమర్శించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఆరోగ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పిన మాట మర్చిపోయారని, ఇప్పటికైనా రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇల్లు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం నూతన వ్యవసాయ మార్కెట్ బిల్లును రద్దు చేయాలని అన్ని పంటలకు ఎంఎస్పీ ధర నిర్ణయించి చట్టబద్ధత కల్పించాలని కోరారు. ఎన్ఆర్ఈజీఎస్ పథకం ద్వారా కుటుంబానికి 200 రోజుల పని కల్పించాలని దినసరి వేతనం 600 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. స్వామినాథన్ సిఫార్సు లను అమలు చేస్తామని రైతుల పండించిన పంటలన్నిటికీ ఎం ఎస్ పి ధర నిర్ణయిస్తామని కాంగ్రెస్ పార్టీ అనేక వాగ్దానాలు చేసి ఏ ఒక్క వాగ్దానాన్ని నిలబెట్టుకోలేకపోతుందని ప్రజలందరూ గమనిస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా కాలయాపన చేస్తున్నారు. ఇచ్చిన హామీలన్నీ వెంటనే నెరవేర్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల ఐక్య రైతు సంఘం మండల అధ్యక్షులు వి. బాలయ్య బి. అశోక్,శ్రీనివాస్,ముత్తెన్న, గోవింద్, శంకర్, లక్ష్మి,నడిపి నర్సయ్య, ముత్తన్న ,బడే సాబ్,ఏ. కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన పథకానికి వంట పాత్రలు పంపిణీ

**కమ్మర్పల్లి05మే(జనంసాక్షి)**
మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించి వంట పాత్రలను సోమవారం రోజున పాఠశాల ప్రధానోపాధ్యాయులకు మండల విద్యాధికారి నేర. ఆంద్రయ్య అందజేశారు. మండలంలోని 22 ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించిన భోజనం తయారు చేయుటకు వడ్డించుటకు అవసరమైన పాత్రలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాలకు అందజేస్తుందని విద్యార్థిని విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం ద్వారా పాఠశాలలో మెనూ ప్రకారం భోజనం అందించాలని మండల విద్యాధికారి ఆంద్రయ్య ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సురేందర్, ప్రవీణ్, సిఆర్పిలు బి. అంజయ్య, పి. అంజయ్య ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# విద్యావ్యవస్థను భ్రష్టు పట్టించింది గత బీఆర్ఎస్ ప్రభుత్వమే

## విద్యార్థులకు ప్రతిభా అవార్డులు

## బోధన్ ఎమ్మెల్యే పి సుదర్శన్ రెడ్డి




**బోధన్, మే 5 ( జనంసాక్షి ) :** విద్యావ్యవస్థను భ్రష్టు పట్టించిన ఘనత గత బీఆర్ఎస్ ప్రభుత్వంకే దక్కుతుందని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆరోపించారు. సోమవారం బోధన్ ప్రైవేట్ పాఠశాల, కళాశాలల ఆధ్వర్యంలో డివిజన్ పరిధిలో పదవ తరగతి ఇంటర్మీడియట్ పరీక్షలలో మెరుగైన ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి చేతుల మీదుగా ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, గత ప్రభుత్వం విద్యా వ్యవస్థను పట్టించుకున్న పాపను పోలేదన్నారు. అయితే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హయాంలో విద్యతో పాటు వైద్యం కు పెద్దపీట వేసి కోట్లాది నిధులతో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు ఆయన వివరించారు. బోధన్ పట్టణం విద్యకు హబ్ గా రాష్ట్రస్థాయిలో గుర్తింపు సాధించడం ఎంతో గర్వకారణమని ఇందుకు కృషి చేస్తున్న బోధన్ ప్రైవేటు పాఠశాల, కళాశాలల యాజమాన్యంకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అయితే విద్యార్థుల తల్లిదండ్రులు సైతం మెరుగైన విద్య కోసం కార్పొరేట్ పాఠశాల, కళాశాలలకు వెళ్లకుండా ప్రభుత్వ పాఠశాలలో సైతం మెరుగైన ఫలితాలు వస్తున్నాయని అందువల్ల ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి కోరారు. మెరుగైన ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించడంతో పాటు వారిని ఘనంగా సన్మానించడం ఇందుకు కృషి చేసిన ప్రైవేటు పాఠశాల, కళాశాల యాజమాన్యం ప్రతినిధులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బోధన్ మండల విద్యాశాఖ అధికారి నాగయ్య, బోధన్ ప్రైవేటు పాఠశాల, కళాశాలల అధ్యక్షులు ముస్త్యాల హరికృష్ణ, ట్రస్మా జిల్లా అధ్యక్షులు ఇందూరు మోడల్ పాఠశాల కరస్పాండెంట్ కొడాలి కిషోర్ కుమార్, విద్యావికాస్ శ్రీనివాసరావు, ఉషోదయ సూర్య ప్రకాష్, ప్రతినిధులు జయప్రకాష్, మాతృశ్రీ దిగంబర్, రాజు, సురేష్, సుబ్బారావు, టిపిసిసి డెలిగేట్ గంగాశంకర్, బోధన్ మార్కెట్ కమిటీ చైర్మన్ చీల శంకర్, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# రైతులు గుర్తింపు కార్డులను రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి

**మల్లాపూర్, మే 05 (జనంసాక్షి):** మండలంలోని మల్లాపూర్ మొగిలిపేట్ దామరాజ్ పల్లి సిరిపూర్ గ్రామాలలో రైతు గుర్తింపు కార్డుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ సోమవారం రోజు మండలవ్యవసాయ అధికారి లావణ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారతదేశంలోని ప్రతి పౌరునికి ఆధార్ కార్డుతో గుర్తింపు ఇచ్చి 14 నంబర్లతో విశిష్ట సంఖ్య ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. వ్యవసాయ రంగాన్ని పూర్తిగా డిజిటలైజేషన్ చేయాలని సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం సహకారంతో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది. భూమి ఉన్న ప్రతి రైతులకు తనకు ఉన్న భూములకు సంబంధించిన వివరములతో ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుంది. రెవెన్యూ శాఖ ద్వారా సేకరించిన భూ యాజమాన్య వివరాలను ఆధార్ కార్డుతో అనుసంధానం చేసి ఫార్మర్ ఐడి కేటాయించడం జరుగుతుంది. కేంద్ర ప్రభుత్వ పథకాలకు ఈ ఫార్మర్ ఐడి అనుసంధానం చేయ బడుతుంది. కావున పీఎం కిసాన్ లబ్దిదారులు తర్వాత వచ్చే విడత పొందాలంటే తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి. ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవడానికి రైతులు ఆధార్ కార్డు పట్టాదార్ పాస్ పుస్తకం ఆధార్‌తో లింకు చేయబడిన ఫోను తీసుకొని సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి లేదా మీసేవ వద్ద చేయించగలరని తెలిపారు.



# పీపుల్స్ ప్రోగ్రెసివ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో టాలెంట్ టెస్ట్ ప్రశ్న పత్రాల ఆవిష్కరణ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 5 (జనం సాక్షి)**

పీపుల్స్ ప్రోగ్రెసివ్ ట్రస్ట్,ఆధ్వర్యంలో సోమవారం ప్రగతినగర్ విద్యానికేతన్ లో ఉచిత విద్య అభ్యసించడానికి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల కామారెడ్డి లో కామారెడ్డి,నిజామాబాద్ జిల్లాల విద్యార్థులు రాస్తున్న టాలెంట్ టెస్ట్ ప్రశ్న పత్రాలను టి ఎస్ యు టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆకుల బాబు ,సిపిఎం జిల్లా నాయకులు చంద్రశేఖర్, ఎఫ్ డబ్ల్యూ ఎఫ్,రాష్ట్ర బాద్యులు రాజవర్ధన్,ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆకులబాబు మాట్లాడుతూ 5,6,7 తరగతులు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న తల్లిదండ్రులు లేని విద్యార్థులు,తల్లి లేదా తండ్రి లేని విద్యార్థులు,లేదా ఆర్థిక స్తోమత లేని పెద విద్యార్థుల కోసం పీపుల్స్ ప్రోగ్రెసివ్ ట్రస్ట్ వారు డిగ్రీ వరకు ఉచిత విద్యను అందించటానికి ప్రతి జిల్లా కేంద్రం లో టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నారు. ఈ రోజు కామారెడ్డి,నిజామాబాద్ జిల్లాల విద్యార్థులు 19 ఆన్లైన్ లో ఏప్రిల్ 30 వరకు అప్లై చేసిన 19 మంది ఎగ్జామ్ రాశారు.ఇంకా అప్లై చేయని విద్యార్థులు ఉంటే కూడా మా దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా ఎస్ఎఫ్ఐ జిల్లా బాద్యులు అరుణ్, బీడీఎస్ఎఫ్ రాష్ట్ర బాధ్యులు విఠల్, టి ఎస్ యు టి ఎఫ్ జిల్లా నాయకులు నారాయణ,నాంపల్లి,బాలయ్య, రాజేష్ నరేందర్, పి పి టి ఇంచార్జ్ భగత్ తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనల ప్రకారం కట్టుదిట్టంగా ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలు

వాటిని రద్దు చేసే అధికారం జిల్లా యంత్రాంగానికి ప్రభుత్వం కేటాయించిందని, ఎక్కడైనా ఎవరైనా అనర్హులకు ఇండ్లు మంజూరు అయితే అధికారులకు ఫిర్యాదు చేయాలని కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు పర్యవేక్షించేందుకు ప్రతి మండలానికి ప్రభుత్వం అసిస్టెంట్ ఇంజనీరు కేటాయిస్తుందని కలెక్టర్ తెలిపారు.అనంతరం పాత్రికేయులు అడిగిన వివిధ ప్రశ్నలకు సందేహాలకు కలెక్టర్ సమాధానం అందించారు. ఈ సమావేశంలో జిల్లాలోని వివిధ పాత్రికేయులు, తదితరులు పాల్గొన్నారు.




# ఇసుక వాహనాలను నిలిపివేసి రాస్తారోకో నిర్వహించడం కల్దుర్కి గ్రామ రైతులు

బోధన్, మే 5 ( జనంసాక్షి ) : నిజామాబాద్ జిల్లా బోధన్ మండలం కల్దుర్కి గ్రామ రైతులు సోమవారం ఇసుక వాహనాలను నిలిపివేసి రాస్తారోకో నిర్వహించారు. గ్రామ ప్రధాన రహదారిపై సిద్దాపూర్ అదేవిధంగా ఖండ్ గావ్, కల్దుర్కి గ్రామంలో గత అనేక రోజు నుంచి మంజీరా నుండి ఇసుక రవాణా చేయడంతో రైతులకు ఇబ్బందిగా మారిందని, పంట పొలాలకు వెళ్లాలంటే దారి లేకుండా పోయిందని రైతులు ఆందోళన చెందుతున్నారు. కల్దుర్కి, సిద్దాపూర్, ఖండ్ గావ్ నుండి ఇసుక రవాణాను నిలిపివేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. అధిక లోడుతో ఇసుక తరలిస్తున్నారని, డోజర్లతో ఇసుక నింపడం వల్ల కూలీలకు ఉపాధి దొరకడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం టెండర్ ప్రక్రియ వేస్తే ప్రభుత్వానికి ఆదాయం వస్తుందని టెండర్ ప్రక్రియ వేయకుండా, వే బిల్లుల పేరుతో అనుమతులు ఇవ్వడం వల్ల కొంతమంది తమ వెనుక రాజకీయ అండదండలు ఉన్నాయంటూ విర్రవీగుతూ, ప్రతి టిప్పర్ లో పరిమితికి మించి అధిక లోడుతో ఇసుక తరలిస్తున్నారని ఆరోపించారు. ప్రతిరోజు ఉదయం నుంచి సాయంత్రం వరకు ఈ సాయంత అత్యధిక సంఖ్యలో వాహనాలు అధిక లోడుతో వెళ్లడం వల్ల రోడ్లు ధ్వంసం అవుతున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఖండ్ గావ్, సిద్దాపూర్ రెండు మంజీరా నది పాయింట్ నుండి ప్రతిరోజు పరిమితికి దాటి ఇసుక తరులుతుందని, అత్యధిక లోతులో ఇసుక తీస్తూ వాల్టా చట్టానికి తూట్లు పొడుస్తున్నారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యవసాయ భూములలో బోర్లు ఎత్తిపోతున్నాయని నీరు అందని ద్రాక్షగా మారుతుందని రైతులు లబోదిపోమంటున్నారు. ప్రతిరోజు ఇసుక తరలించడం వల్ల తమ వ్యవసాయ భూముల్లో ఉన్న పైపులు ధ్వంసం అవుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్లపై నీరు వేయకపోవడం వల్ల దుమ్ము దూలిచేరి గ్రామ ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంట ున్నారని అన్నారు. ఇప్పటికైనా సమస్యలు పట్టించుకోవాలని ఎన్ని సార్లు అధికారులకు చెప్పిన పట్టించుకోవడంలేదని గ్రామస్తులు అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న రూరల్ పోలీసులు వచ్చి రైతులకు గ్రామస్తులకు సముదాయించారు. ఇప్పటికైనా వీటిపై చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ఆందోళన భవిష్యత్తులో ఉధృతం చేస్తామని రైతులు గ్రామస్తులు హెచ్చరించారు.



# స్వార్థం వీడితేనే సమాజంలో గుర్తింపు..

## :హెూం గార్డ్ రామచంద్రం ను ఘనంగా సన్మానించిన ప్రెస్ క్లబ్ రాయికల్ సభ్యులు

**రాయికల్ మే 5 (జనంసాక్షి) :** రాయికల్ పట్టణానికి చెందిన ధ్యావనపల్లి రామచంద్రం గత 34 సంవత్సరాలుగా రాయికల్ పోలిష్ స్టేషన్ లో హెూం గార్డ్ గా విధులు నిర్వహించి,ఇటీవల పదవి విరమణ పొందారు.కాగా ఆయన మండల ప్రజలకు,పోలిష్ శాఖకు,పాత్రికేయులకు మధ్య సమన్వయ కర్తగా పనిచేసి అందించిన సేవలను గుర్తించి రాయికల్ ప్రెస్ క్లబ్ కార్యాలయం లో ప్రెస్ క్లబ్ (జేఏసీ)సభ్యులు రామచంద్రం ను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా అధ్యక్షులు వాసరి రవి మాట్లాడుతూ హెూం గార్డ్ రామచంద్రం పోలిష్ శాఖ లో నిస్వార్థంగా,నిబద్ధతతో పనిచేసి మండల ప్రజల మన్ననలు పొందారు అని అన్నారు.ప్రతి ఒక్కరూ స్వార్థం వీడితే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని ఆయన అన్నారు.సమాజ హితం కోరే రామచంద్రం రానున్న రోజుల్లో సైతం ప్రజాసేవకు అంకితం అవ్వాలని కోరారు. అనంతరం ప్రధాన కార్యదర్శి కడకుంట్ల జగదీశ్వర్,కోశాధికారి మచ్చ శేఖర్ మాట్లాడుతూ రామచంద్రం వృత్తి పట్ల నిబద్ధత తో పని చేయడం వల్ల మంచి గుర్తింపు తెచ్చుకున్నారని అన్నారు.సీనియర్ పాత్రికేయులు ఎండి ముజాఫర్,రసూల్ లు మాట్లాడుతూ రామచంద్రం ఏళ్ల తరబడి చాలీచాలని వేతనంతో వృత్తి పట్ల క్రమశిక్షణతో,ప్రజల పట్ల,పాత్రికేయ రంగం పట్ల గౌరవం గా సంబంధాలు కొనసాగించడం వల్ల సమాజంలో మంచి గుర్తింపు సాధించారని అన్నారు. అనంతరం రాయికల్ ప్రెస్ క్లబ్ జేఏసీ సభ్యులు హెూంగార్డు రామచంద్రం ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు సింగిడి శంకర్,నాగమల్ల శ్రీకర్,సింగనీ శ్యాం సుందర్,గంగాదరి సురేష్, వాసం లింబాద్రి, ఎద్దండి ముత్యపు రాజు రెడ్డి,పాత్రికేయులు ఇమ్మడి విజయ్, వై.కిరణ్ రావు, మాణిక్యం గంగాధర్, మహేష్, రాజేష్ ,కళ్యాణ్, సంజీవ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.